

కథ

# ప్రియతమా...

వియోగి

ఆకాశంలో మబ్బులు దట్టంగా వ్యాపించాయి. వాతావరణం చలిచలిగా ఉంది. అప్పుడప్పుడు చిరుజల్లులు పడి ఆగిపోతున్నాయి. రోడ్లు బురదగా ఉన్నాయి. రోడ్లు గుంతలు పడ్డం మూలంగా వాన నీళ్ళు కొన్ని గుంతల్లో నిలిచిఉన్నాయి. మురళి చాలా జాగ్రత్తగా అడుగు లేసుకుంటూ నడుస్తున్నాడు పుష్కరాలకు ముస్తాబైన కర్నూలు పట్టణంలో...





ఇంతలో...

సర్రున ఓ ఖరీదైన కారు అతని ప్రక్కనుండి దూసుకుపోయింది. ఆ కారు టైరు ఓ బురద గుంతలో దిగపడినట్లుంది. బురద నీళ్ళు ఫౌంటెన్‌లాగా మురళీ మీదకు చిమ్మబడ్డాయి.

మురళికి కూడా కోపం వచ్చింది. వంగి రోడ్డు మీద వున్న ఓ గులకరాయిని తీసుకుని బలంగా పోతున్న కారు కేసి విసిరాడు. అతని దురదృష్టం, కారు ముందు ట్రాఫిక్ వచ్చి ఆగినట్లుంది – రాయి కారు వెనక అద్దానికి తగిలింది. బళ్ళున అద్దం పగిలిపోయింది.

డ్రైవర్ కారు తలుపు తీసుకుని వెనక్కి తిరిగి యితని వైపు వేగంగా రాసాగాడు.

మురళి మెదడు మొద్దుబారింది. ఇంతలో అతను వచ్చేశాడు.

"ఇడియట్! కారు అద్దాన్ని పగలగొడతావా? ఎన్ని గుండెలు?" డ్రైవర్ కోపంగా హుంకరించాడు.

"నా మీద బురద జల్లడానికి నీకెన్ని గుండెలు?" మురళి బింకంగా అన్నాడు.

"కావాలని జల్లానా! రోడ్డు మీద చూసుకుని నడవాలి! అప్పటికీ హారన్ కొడుతూనే ఉన్నాను – ప్రక్కకి తప్పుకోవాలి!"

"తప్పుకునేలోపు – నువ్వు ఓవర్ స్పీడ్ మీద కారు తోలావు!"

"అవన్నీ ఎందుకు! ఇప్పుడు కారు అద్దం ఖరీదు కట్టు–"

"కట్టకపోతే–"

"నిన్ను పోలీసులకు పట్టివ్వాల్సి వస్తుంది!"

"ఐసీ! నా దగ్గర డబ్బు లేదు – ఏం చేసుకుంటావో చేసుకో పో!" నిర్లక్ష్యంగా అన్నాడు మురళి.

అప్పటికే పోలీసు కానిస్టేబుల్ ఆకారు దగ్గర చేరి విజిలేస్తూ ఉన్నాడు – ట్రాఫిక్ ఆగిపోయింది. ఆ కారు ముందు డోరులోంచి ఓ మెరుపుతీగ కిందకు దిగింది. ఒయ్యారంగా నడుచుకుంటూ గొడవ జరుగుతున్న ప్రదేశానికి వచ్చింది.

"వాట్! జానీ! వాట్ ఈజ్ రాంగ్!" చలువ కళ్ళద్దాలలోంచి అటుయిటూ చూస్తూ అడిగింది.

"ఇతగాడు డబ్బుల్లేవు – ఏం చేసుకుంటావో చేసుకోమంటున్నాడు" డ్రైవర్

"అది కాదు మేడం! మీ డ్రైవర్‌ది తప్పుంది. చూడండి – నా డ్రస్సంతా ఎలా పాడై పోయిందో!" మురళి చెప్పాడు.

ఆ కుందనపు బొమ్మ నిర్లక్ష్యంగా అతన్ని ఆపాదమస్తకం ఓ సెకనులో చూసింది. తల ఎగిరేసింది. కను బొమ్మలు ఎగరేసింది.

ఇంతలో పోలీసు కూడా వచ్చాడు.

"పదండి పోలీసు స్టేషన్‌కు – ముందు కారును సైడులో పెట్టు–" గద్దించాడు.

"చూడు పోలీసు – నా డ్రస్సు పాడు చేసాడు. ఇతనిపైన న్యూసెన్సు కేసు బుక్ చెయ్యి –" మురళి పోలీసుతో అన్నాడు.

"నో – ఇతను నా కారు అద్దం పగులగొట్టాడు – క్రిమినల్ కేసు బుక్ చెయ్యాలి –" డ్రైవర్ వాదించాడు.

"అన్నీ మీరే బుక్ చేసుకుంటే యింక మేమెందుకయ్యా – పదండి స్టేషన్‌కు – సారీ మేడం మీరు కూడ –" చెప్పాడు పోలీసు.

వయ్యారంగా వంకర నవ్వు నవ్వింది ఆ భామ.

"సీ పోలీసు – మేము మేము చూసుకుంటాం – మీరు పోవచ్చు – " అంటూ బ్యాగులోంచి ఓ ఐదొందల నోటు తీసి పోలీసుకిచ్చింది. పోలీసు కళ్ళు మెరిశాయి. సెల్యూట్ కొట్టి వెళ్ళిపోయాడు.

"డ్రైవర్! ఇతన్ని కారులో రమ్మను –" చెప్పింది.

"నేను రాను – నేనెందుకు రావాలి?" అడిగాడు మురళి.

"మరి చేసిన వెధవ పనికి – కొత్త అద్దం వేయించాలి గదా!"

"నో – నాకు వేరే పనుంది. నేను పుష్కర స్నానానికి పోతున్నాను" మురళి చెప్పాడు.

"యూ సీ మిస్టర్ – మర్యాదగా మీరు రాకపోతే మా డ్రైవర్ డ్రాస్టిక్ స్టెప్ తీసుకోవలసి వస్తుంది – అయినా రావడానికి అంత భయం ఎందుకు?" ఆ అందాల భరిణె పక్క చూపులు చూస్తు అడిగింది.

"నాకేం భయం లేదు – నా టైము వేస్టని –" మురళి చెప్పాడు.

"అది తర్వాత తెలుస్తుంది. బిల్లు నీ చేతిలో పెట్టి పంపి చేస్తాం!' నవ్వుతూ చెప్పింది గాగుల్సులో నుండి చూస్తూ.

రోడ్డు మీద జనం పోగవుతున్నారు – మురళికి టెన్షన్ పెరుగుతున్నది. చేతిలో బ్యాగుంది. డ్రస్సు చూసుకుంటే బురద కొట్టుకుని ఉంది. అతను ఆలోచించేలాగా డ్రైవర్ అతని భుజం మీద చెయ్యి వేసి ముందుకు నడిపించాడు కారు దగ్గరికి.

ఆ బంగారు తీగె ఆధునిక దుస్తులలో ఉంది. జీన్సు ప్యాంటు – షర్టు కళ్ళకు గాగుల్సు – చేతిలో హ్యాండ్‌బ్యాగ్ – కింద బూట్ – పెదాలకు లిప్‌స్టిక్ – మొహానికి అంగుళం మేకప్పు. క్యాట్ వాక్ చేస్తూ కారు ఎక్కి కూర్చుంది.

మురళికి తెగువ వచ్చింది.... డ్రైవర్ పక్కన ముందు

సీట్లో కూర్చున్నాడు.

కారు కదిలింది... కాసేపటికి కారు షో రూమ్ ముందు ఆగింది – డ్రైవర్ దిగి లోపలికి వెళ్ళాడు. మురళి సందు దొరికిందని డోర్ తీసుకుని దిగిపోయాడు.

"ఎలా వున్నావు మురళీ?" గంభీరంగా వెనక సీటు నుంచి వినిపించింది.

"నా పేరు మీకెలా తెల్సు!" విస్తుపోతూ అడిగాడు. తల వెనక్కి తిప్పి.

"పేరే కాదు. నీ గురించి చాలాచాలా తెల్సు–" చిలిపిగా నవ్వింది.

"అయామ్ సారీ – మీరెవరో నాకు అర్థం కావటం లేదు".

"నువ్వో పిరికివాడివి – కాలేజీ రోజుల్లో ఓ అమ్మాయికి లైనేశావు" ఆ మగువ మధురంగా పలికింది.

"మీకు జ్యోతిషం వచ్చా?" ఆశ్చర్యంగా అడిగాడు.

"నాకు రాదు కాని – నీ జాతకం మాత్రం చెప్పగలను"

"సారీ మేడం – మీరు చెప్పింది తప్పు–" చిన్నగా అన్నాడు.

"ఇంతకీ ఏం జాబ్ చేస్తున్నావు!"

"ఓ ప్రైవేట్ కాలేజీలో లెక్చరరుగా అఘోరిస్తున్నాను"

"గుడ్ ప్రొఫెషన్ – నీ టేస్టుకు తగ్గట్టే ఉంది".

"మీరెవరో నాకు గుర్తుకు రావడం లేదు" నసిగాడు.

"ఓకే – ఈ గాగుల్సు తీసేస్తాను – నా కళ్ళల్లోకి చూసి చెప్పు–" అంటూ కిలకిల నవ్వుతూ ఆమె గాగుల్సు తీసి చిలిపిగా అడిగింది.

"ఆc! అరే మాధవి!" ఆశ్చర్యంగా అన్నాడు.

"మొద్దబ్బాయికి యింత టైం పట్టింది గుర్తుపట్టడానికి" నవ్వింది. ముత్యాలు నేల రాలుస్తూ మెలికలు తిరిగాడు మురళి.

"సారీ! ఆరేళ్ళు దాటింది నిన్ను చూసి – అదీగాక నీ వాయిస్ – మారిపోయింది – మనిషి బాగా ట్రిమ్‌గా తయారయ్యావు – నిన్ను మోడ్రన్ డ్రస్సులో అస్సలు ఊహించుకోలేక పోతున్నాను" ఆశ్చర్యంగా అన్నాడు.

"నా వాయిసా – ఈ మధ్య కొంచెం గొంతు బొంగురుపోయింది. థ్రోట్ ఇన్‌ఫెక్షన్‌తో – ట్రీట్‌మెంట్‌లో వున్నాను – బాడీ అంటావా? బ్యూటీ క్లినిక్కులు – వెయిట్ రిడక్షన్ పార్లర్లు చాలా వచ్చాయిగా – డ్రైవర్ వస్తున్నాడు – ఏం మాట్లాడద్దు –" హెచ్చరించింది మాధవి.

"మేడం ... కొంచెం టైం పడుతుంది అన్నాడు – కారు యిస్తే వేసిస్తానన్నాడు – వాళ్ళు వేరే పనులలో బిజీగా వున్నారుట!" డ్రైవర్ చెప్పాడు.

"ఓకే! నువ్వు యిక్కడే ఉండి కారు బాగుచేయించుకురా. నేను ఈలోగా సినిమాకి పోతాను – రిపేరు అయిం తర్వాత సెల్‌కి చెయ్యి" చెప్పింది మాధవి పర్సులోంచి నోట్ల కట్ట అందిస్తూ.

"మేడం మిమ్మల్ని డ్రాప్ చేసి వస్తాను –" డ్రైవర్ చెప్పాడు.

"వద్దు – నేను ఆటోలో పోతాను – యూ క్యారీ ఆన్ – " మాధవి.

"మరి ఇతగాడు – డబ్బు –" డ్రైవర్ సందేహంగా అడిగాడు.

"ఐ విల్ టేక్ కేర్ – డోంట్ వర్రీ – యూగో" మాధవి ఆర్డర్ వేసింది.

ఆమె చెప్పినట్లు అతను కారు తీసుకుని ఆ షో రూమ్ బ్యాక్ గ్రౌండులోకి వెళ్ళిపోయాడు.

"ఎక్కడ దిగావు – ఐమీన్ ఏ లాడ్జి?" అడిగింది మాధవి.

"ఎక్కడా రూము దొరకలేదు – ముందు డ్రస్సు ఛేంజ్ చేసుకోవాలి! నన్ను చూసి చాలామంది నవ్వుకుంటూ పోతున్నారు" చిన్నగా చెప్పాడు.

"నో ప్రాబ్లెం – మా రూములో ఛేంజ్ చేసుకో వచ్చు పద –" అంటూ పోతున్న ఆటోను ఆపి – యస్వీ రెసిడెన్సీకి పోనిమ్మని చెప్పింది.

ఓ పావు గంటలో ఆమె బస చేసిన లాడ్జికి చేరుకున్నారు.

చాలా ఖరీదైన లాడ్జి – లిఫ్టులో పైకి వచ్చారు – మిగతా హోటళ్ళలా సందడిగా ఉండకుండా చాలా నిశ్శబ్దంగా ఉంటుంది.

మురళి లోపలికి రావడానికి చాలా మొహమాట పడ్డాడు – గుమ్మం దగ్గర ఆగిపోయాడు–

"కమిన్ –" సోఫాలో కూర్చుని కాళ్ళాడిస్తూ పిల్చింది మాధవి.

"ఇంకెవరూ లేరు – నువ్వేనా!?" ఆశ్చర్యంగా అడిగాడు.

"నేనే! ఇంకెవరుంటారు!?" మాధవి తల అడ్డంగా ఊపింది.

"ఐమీన్ మీ ఆయన?" మురళి సందేహం.

"ఆయనకు పుష్కరాలు – దేవుళ్ళు అక్కరలేదు. బిజినెస్సులు – టూర్లు చాలా బిజీ! అందుకే ఒంటరిగా వచ్చాను – మళ్ళీ రేపుదయం వెళ్ళిపోతాను" చెప్పింది.

"బాగుండదు. నేను వెళతాను" సిగ్గుతో అన్నాడు మురళి.

"నువ్వింకా మారలేదు – ఓ పని చెయ్యి – నువ్వు స్నానం చేసి డ్రస్సు మార్చుకో – కింద నేను షాపింగ్ చేసి వస్తాను" చెప్పి ఆమె బయటకొచ్చింది... మురళి అంగీకారంగా తలూపి లోపలికి వెళ్ళి తలుపేసుకున్నాడు.

టబ్‌లో స్నానం చేస్తుండగా మురళి ఆలోచనలు గతంలోకి వెళ్ళిపోయాయి.

గుంటూరులో యమ్మెస్సీలో పరిచయం మాధవి. తను ఎమ్మెస్సీ ఫిజిక్స్ చేస్తుంటే ఆమె కెమిస్ట్రీ చేస్తూ ఉండేది.

తరచు క్యారిడార్లల్లో కలుసుకుంటూ ఉండే వాళ్ళు.

తన క్లాసులో ఫస్టు మురళి అయితే – ఆమె కూడ ఆమె క్లాసులో ఫస్టు.

చాలా సంప్రదాయంగా మెలిగేది. చక్కగా చీర కట్టుకుని – జడలో పూలు పెట్టుకుని వస్తుండేది. ఎవరితో ఎక్కువ మాట్లాడేది కాదు. అలాగని ముంగిలా ఉండేది కాదు. పలకరిస్తే పలికేది.

ఓ రోజు అనుకోకుండా అమరావతిలో కనిపించింది మాధవి.

"హలో! అమరావతిలో మీరా!" ఆశ్చర్యంగా అడిగాడు మురళి.

"మీరాను కాదు. మాధవిని! మీరు రావడమే ఆశ్చర్యం! పుస్తకాల పురుగుకు విహారానికి రావడానికి టైం ఎలా దొరికిందో!" మాధవి.

"అమరేశ్వరుడిని దర్శించుకుందామని వచ్చాను. నాకు చిన్నప్పటి నుండి ఓ పాలు భక్తి ఎక్కువే!" చెప్పాడు చెంపలేసుకుంటూ.

"ఏంటి, ఒంటరిగా వచ్చారా?" అటు యిటూ చూస్తూ అడిగింది.


"భలే వారే – నాకింకా పెళ్ళి కాలేదు – ఒంటరిగానే–" కంగారుగా.

"అది కాదు బాబు – ఫ్రెండ్సుతో వచ్చారని అడిగా!" గలగల నవ్వుతూ అడిగింది మాధవి.

"థాంక్సు! నన్ను అప్పుడే పెళ్ళయిన వాడికింద లెక్కేసి – ఓ కుటుంబరావును చూసినట్లు చూస్తారేమోనని భయపడ్డా!" వివరించాడు –

"నా స్నేహితులెవరికి గుళ్ళు గోపురాలు చూసేంత తీరిక లేదు – బుద్ధం శరణం గచ్చామి అంటూ నేను వచ్చాను" చెప్పాడు తనే మళ్ళీ.

"వెరీగుడ్ – నేను మా ప్యారెంట్సుతో వచ్చాను కార్లో – మీకభ్యంతరం లేకపోతే ఓ సీటు ఖాళీగా ఉంది" చెప్పింది మాధవి.



''మీ ప్యారెంట్సు కనపడ్డం లేదూ!'' అడిగాడు.

''మ్యూజియం చూడ్డానికి వెళ్ళారు – నేను చూశాను – బయటుంటానని యిక్కడున్నా – మీరు కనిపించారు–'' కళ్ళు తిప్పుతూ చెప్పింది.

''బుద్ధ భగవానుడు మనిద్దరిని ఇలా కలిపాడన్న మాట!'' నవ్వాడు.

''సంఘం శరణం గచ్ఛామి అన్నాడు గదా! స్నేహం శరణం గచ్ఛామి అని కలిపాడు'' మాధవి నవ్వింది కిలకిల. ముత్యాలు నేల మీద పడ్డాయేమో అని వెతికాడు–

''అక్కడికి పోయి కూల్‌డ్రింక్ తీసుకుందాం!'' అడిగాడు మురళి.

''వై నాట్!'' అంటూ అతనితోపాటు, నడచు కుంటూ మచ్చింది,

రెండు డ్రింక్స్ తీసుకున్నాడు.

మాధవి ఆకాసేపట్లో బోల్డు కబుర్లు చెప్పింది. తమ లెక్చరర్ల పైన జోకులు విసిరింది. తన క్లాసు బాయస్ పైన ఫిర్యాదులు చేసింది.

''మాధవి – ఎమ్మెస్సీ తర్వాత ఏం చేద్దామనుకుం టన్నావు'' అడిగాడు మురళి.

''నాదేముందిలే – నువ్వేం చేద్దామనుకుంటు న్నావు?'' రివర్సు అడిగింది.

''కలెక్టర్ కావాలని మా అమ్మ కోరిక! అందుకని అయ్యేయస్ ప్రిపేర్ అవుదామనుకొంటున్నాను'' చెప్పాడు సిన్సియరుగా.

మాధవి కళ్లల్లో మెరుపు మెరిసి మాయమై పోయింది.

''ఓ గాడ్! ఆల్ ది బెస్టు! కాని బాగా కష్టపడాలి!'' అభినందించింది.

''ఇంక నాకేం పని – చదువుతాను – రాత్రింబ గళ్ళు చదువుతాను – ఐ విల్ విన్ ది గేమ్!'' చెప్పాడు ''మరి నువ్వు ఏం చేద్దామని–''

''నాదేముంది... మా వాళ్ళు ఒప్పుకోవాలిగా – పిహెచ్‌డి చేద్దామని ఉంది. కాని మా ప్యారెంట్సు ఏమంటారో అని భయం!'' మాధవి సంకోచం.

''ఏం ఫర్వాలేదు – నేను చెబుతాను. నేను చెప్పి ఒప్పిస్తాను'' మురళీ భరోసా యిచ్చేశాడు.

''థాంక్ గాడ్! నా సపోర్టర్ ఒకడు దొరికాడు యిన్నాళ్ళకు–''

''మాధవి ఎక్కడున్నావు? ఇందాకటినుండి వెతక లేక ఛస్తున్నాం'' అంటు మాధవి తండ్రి వచ్చాడు.

''నాన్నా! ఈయన మా ఫ్రెండు మురళి – ఫిజిక్సు చేస్తున్నాడు. మా కాలేజీలోనే –'' చెప్పింది.

ఆయన మురళిని కిందా పైన చూశాడు అయిష్టంగా.

మురళి తన డ్రస్సు చూసుకున్నాడు – చాలా చీప్‌గా అనిపించింది. ఆయన వేసుకున్న డ్రస్సుతో పోలిస్తే.

''అమ్మ ఎదురుచూస్తున్నది కారులో – ఇంక బయలుదేరుదాం?''

''నాన్నా! మురళి కూడ గుంటూరుకు వస్తున్నాడు మన కారులో'' చెప్పింది మాధవి.

''ఇరుకు అవుతుందేమో! అసలే మనం భారీ పర్స నాలిటీలు!'' చెప్పాడు ఆయన.

''ఫర్లేదు – ఒక్క గంటేగా – సర్దుకుందాం!''

మురళి డ్రైవర్ ప్రక్కన కూర్చుంటే వాళ్ళు ముగ్గురు వెనక సీటులో కూర్చున్నారు. మాధవి కొంచెం బొద్దుగా ఉంటుంది. ఆమె తల్లిదండ్రులు కొంచెం లావుగా ఉంటారు. అయినా మాధవి మనసు నొప్పించలేక మవు నంగా సర్దుకున్నారు వాళ్ళు.

అమరావతి నుండి వచ్చిం తర్వాత మురళి తరచు మాధవి యింటికి వస్తూ పోతూ ఉండేవాడు. వాళ్ళ తల్లిదండ్రులు కూడా అభ్యంతరం తెలిపేవారు కాదు. వారు కొంచెం హై క్లాసు మనుషులు. పైగా ఉన్న వాళ్ళు. మాధవి వాళ్ళింట్లో అల్లారు ముద్దుగా పెరి గిందని గ్రహించాడు.

పిజీ పరీక్షలు అయిపోయి మురళి తన స్వగ్రామా నికి వెళ్ళవలసి వచ్చినప్పుడు చాలా వెలితిగా ఫీల య్యాడు. అంతా శూన్యం! రేపటి నుండి మాధవి కని పించదు.

ఊరికి పోయే ముందు వాళ్ళింటికి వెళ్ళాడు.

''నీ జీవితాశయం ఏమిటి మాధవి?'' అడిగాడు మురళి.

''ఏవేవో ఊహించుకుంటాం – అన్నీ జరగాలిగా – పైగా ఆడపిల్లను'' మాధవి శూన్యంలోకి చూస్తూ చెప్పింది.

''అదేంటి – అప్పుడే పెళ్ళేంటి మాధవికి'' తడారి పోయిన నాలుకతో చెప్పాడు.

''మేము తొందర పడ్డం లేదు. కాబోయే అల్లుడు గారు దీన్ని ఏదో కాంపిటీషన్‌లోనో చూశారట – అప్పట్నుంచి రాయబారాలు నడుపుతున్నాడు'' మాధవి వాళ్ళమ్మ చెప్పింది.

''కాని మాధవి మనసు తెల్సుకోవాలిగా – ఆమె హృదయంలో ఎవరికి స్థానం ఉందో – ఏమిటో!'' ఆశగా అన్నాడు.

''దాని మొహం దానికేం తెల్సు – అది చిన్నపిల్ల! జీవితంలో ఎవర్ని చేసుకుంటే సుఖపడగలదో దానికేం తెల్సు పోనీ దాని మనసు నీకు తెల్సా?'' గుచ్చి గుచ్చి అడిగింది.

''మురళీ! ప్లీజ్ ఈ టాపిక్ యింతటితో ఆపితే మంచిది'' మాధవి దీనంగా అంది.

''కాని, ఇది జీవితాలకు సంబంధించిన విషయం! పెళ్ళి అన్నది ఆషామాషీగా చేసుకునేది కాదు – మనసు పడ్డ వాడ్ని చేసుకోవాలి'' ఆవేశంగా చెప్పాడు మురళి.

''మురళిబాబు! మా అమ్మాయి పెళ్ళి మా యిష్టం – నువ్వెవరు బాబు చెప్పడానికి అని నేనడిగితే ఏం

## నమితా సన్నబడుతోందట..!

దక్షిణాది తార నమితాకు అభిమానుల సంఖ్య ఎక్కువే. అయితే ఆమె సినిమాల కన్నా ఆమె బరువు ఇటీవల కాలంలో యమ స్పీడుగా పెరిగిపోతూండడంతో, ఆ బరు వుకు బ్రేక్ వేయాలని సంకల్పించింది. ఏదో సాదాసీదాగా సన్న బడడం కాకుండా కరీనా కపూర్‌ను ఆదర్శంగా పెట్టు కుంది. ఆమెలాగా సన్నని నడుము వచ్చే వరకూ ఖచ్చిత మైన ఆహార నియంత్రణ పాటించాలని కూడా నిర్ణయించు కుందట! చికెన్ అంటే పడిచచ్చే నమితా దాని వంక కూడా చూడడం లేదట! దీనికి తోడు తనకిష్టమైన ఆహారపదార్థా లను చాలా వాటినే త్యాగం చేసింది. ఫ్యాటీ ఫుడ్‌కి ఫుల్‌స్టాప్ పెట్టేసింది. తన కష్టమంతా అభిమానుల కోసమేనని కొసమె రుపు ఇస్తోంది.



''అరే! పిహెచ్‌డీలో చేరతానన్నావుగా – నేను కూడా నీకోసం రీసెర్చి చేద్దామనుకున్నాను'' మురళి అన్నాడు.

''అరే! నా కోసం రీసెర్చా! మరి నీ అయ్యే యస్సు–?''

''ఆc! రీసెర్చ్ చేస్తూనే ఆ కోర్సు కూడా చేస్తాను. నా కెందుకో నువ్వు లేంది బ్రతకలేననిపిస్తున్నది'' మురళి చిన్నగా చెప్పాడు.

మాధవి ఉలిక్కిపడింది. ఆమె కళ్ళల్లో మెరుపు అతన్ని దాటిపోలేదు – కాని అంతలోనే నీలి నీడలు–

ఇంతలో మాధవి తల్లి అటుగా వచ్చింది.

''ఆంటీ! మాధవిని రీసెర్చిలో చేరుస్తారు కదూ!'' అడిగాడు.

''ఏమో నాయనా! వాళ్ళ నాయన పెళ్లి చేయాలం టున్నాడు?'' ఆమె సమాధానానికి బిత్తర పోయాడు మురళి.

చెబుతావు?'' కొంచెం కోపంగా మాధవి తల్లి అడి గింది.

''మురళీ! నువ్వు నిజమైన స్నేహితుడివైతే – ఆమె హితం కోరే వాడివైతే ఈ గడప మళ్ళీ తొక్కద్దు'' అక్క డికి వచ్చిన మాధవి తండ్రి గంభీరంగా చెప్పాడు.

''మాధవీ! నీ మాట కూడా అదేనా!'' జీరగొం తుతో అడిగాడు.

''ప్లీజ్ మురళి! నన్ను క్షమించు – ముందు జీవి తంలో స్థిరపడు – నిన్ను నువ్వు నిరూపించుకో – అప్పుడు ఆలోచిద్దాం –' మాధవి ఏడుస్తు లోపలికి పోయింది.

మురళి షాక్ తిని ఇంటికి వెళ్ళిపోయాడు.

రెండు నెలల తర్వాత మాధవి పెళ్ళి జరిగిందని ఎవరో చెప్పారు.

యాంత్రికంగా స్నానం చేసి – బట్టలు మార్చు కుంటూ గతంలో తేలియాడుతున్న మురళికి అదే

పనిగా కాలింగ్ బెల్ మోగడం వినిపించింది – తలుపు తీశాడు.

ఎదురుగా మాధవి ... చేతిలో షాపింగ్ బ్యాగ్...

లోపలికొచ్చి తలుపు మూసింది.

''మురళీ! చాలాకాలం తర్వాత నిన్ను చూశాను. నా మీద కోపం పోయిందా! ఈ కూల్ డ్రింకు తాగు కూల వుతావు'' అంటూ బ్యాగులోంచి ఓ బాటిలు తీసి అత నికి అందించింది. తాను ఒకటి తీసుకుంది...

మురళి మవునంగా ఆ కూల్ డ్రింకు తాగుతు న్నాడు – మాధవి తన గురించి తన భర్త హోదా గురించి ఐశ్వర్యం గురించి కబుర్లు చెబుతున్నది.

''మురళీ – నువ్వేమనుకోకబోతే నేను కాస్త కును కుతీస్తాను. నీకేమైనా అభ్యంతరమా?'' ఆవులిస్తూ మంచం మీద పడుకుంది సోఫాలోంచి లేచి వచ్చి.

''నేను పుష్కర స్నానం చేసి రావాలి –'' మురళి.

''పోదాం – నేను కూడా వస్తాను – రాత్రి సరిగ్గా నిద్రపట్టలేదు. నువ్వు కావాలంటే టీవీ చూస్తూ ఉండు – జస్టు ఓ అరగంట–'' అంటూ కళ్ళు మూసు కుంది.

ఫ్యాను గాలికి ఆమె ముంగురులు మొహం మీద పడుతున్నాయి. ఆమె వక్షస్థలం ఎగిరెగిరి పడుతు న్నది. షర్టుకు ప్యాంటుకు మధ్య తెల్లగా నడుం మెరి సిపోతున్నది.

ఉన్నట్లుండి మురళి శరీరంలో ఏవో ప్రకంపనలు – గుండె వేగం హెచ్చింది. రక్తం సలసల మరుగు తున్నది...

తనను అవమానం చేసిన మాధవి –

తన ప్రేమను వెక్కిరించిన మాధవి –

ఈమె మూలంగా తనింకా బ్రహ్మచారిగా బ్రతుకు తున్నాడు – ఆమె మటుకు సుఖంగా సంసారం చేసు కుంటూ స్వర్గ సుఖాలు అనుభవిస్తున్నది...

అతనిలో కసి...

కోరికల జ్వాల చెలరేగింది.

తలుపు బిగించి మెల్లగా మంచం దగ్గరికి వచ్చాడు.

దగ్గరగా నిలబడి ఆమెను చూస్తున్నాడు.

రంభ – ఊర్వశి – మేనక ఎలా ఉంటారో తెలి యదు కాని – ఖచ్చితంగా ఈమె కంటే అందంగా ఉండరనిపించింది.

ఎర్రటి లిప్‌స్టిక్‌తో వున్న ఆమె పెదాలు కవ్విస్తు న్నాయి.

పాము బుసలాంటి ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసాలు వెర్రెక్కిస్తున్నాయి.

మురళికి ఏమైందో అర్థం కావడం లేదు..

ఒక్కసారి ఆమె మీద పడ్డాడు.

కౌగిలిలో బంధించాడు...

నిద్ర మత్తులో ఉంది ఆమె...

కాని మురళి చేష్టలకు మత్తులోనే మాధవి తలవం చింది. కాలం స్తంభించి పోయినట్లయింది.

కసి తీరింతర్వాత పైకి లేచాడు మురళి.

మాధవి కళ్ళు తెరచి చూసింది.

''నా మీద కోపం చల్లారిందా!'' చిన్నగా నవ్వుతూ అడిగింది.

''సారీ మాధవి! పశువులా ప్రవర్తించాను'' పశ్చా త్తాప పడుతూ అన్నాడు మురళి తలొంచుకుని.

''చెయ్యాల్సిందంతా చేసి ఇప్పుడు సారీ చెబితే సరిపోతుందా?'' మాధవి పైకి లేచి సర్దుకుంటూ చిరు కోపంగా అడిగింది.

''నీ దృష్టిలో నా విలువ పడిపోయింది కదూ! నా ఆదర్శాలు – నా నీతి, నిజాయితీలు అన్నీ బూడిదైపో యాయి –'' ఏడ్పుగొంతుతో చెప్పాడు మురళి గుండెను రుద్దుకుంటూ.

''మురళీ! నీకు పెళ్ళయిందా?'' మాధవి అడిగింది.

''లేదు – చేసుకోలేదు–'' చెప్పాడు

''కలెక్టర్ అయితే కాని చేసుకోవా?'' ఎగతాళిగా అడిగింది.

''కలెక్టర్! రెండవ ప్రయత్నంలో ఇంటర్వ్యూకు వెళ్ళాను – రాలేదు – మూడవ ప్రయత్నంలో ఇంటర్వ్యూ కూడా చాలా బాగాచేశాను. కాని – బ్రోకర్లు వచ్చి పదిహేను లక్షలు క్యాష్ కావాలన్నారు – నా దగ్గర అంత డబ్బు లేదు – ఓ ఆడపిల్ల తండ్రి సర్దుతానన్నాడు కాని – లంచాలకు కొనుక్కునే పోస్టు నా కొద్దన్నాను. ఈ ఏడు గ్రూపు వన్‌లో టాపర్‌గా వస్తానని అనుకుంటున్నాను'' ఆత్మవిశ్వాసంతో చెప్పాడు మురళి.

''అప్పుడన్నా పెళ్ళి చేసుకో!'' మాధవి సలహా యిచ్చింది నవ్వుతూ.

''నీ అంత సులభంగా నేను ప్రేమను మర్చిపో లేను – సారీ – నీకెంతమంది పిల్లలు?'' అడిగాడు మురళి బ్యాగు సర్దుకుంటూ.

''లేరు – పెళ్ళయి అయిదేళ్ళయినా పిల్లలు వద్దను కున్నాను – కాని కాని – నువ్విలా అయిపోతే ఎలా?'' మాధవి ప్రశ్న.

''సారీ మాధవి! ఎక్కువసేపు నేనుండ లేను – నన్ను క్షమించు–'' పుష్కరస్నానం చేసి నా పాపాల నుండి విముక్తుణ్ణి కావాలి! ప్రక్షాళనం చేసుకోవాలి!'' అంటూ తలుపులు తీసుకుని వెళ్ళిపోయాడు బ్యాగుతో సహా!

కాలం వేగంగా ప్రయాణిస్తున్నది..

గ్రూప్ వన్‌లో టాపర్‌గా వచ్చి – డిప్యూటీ కలెక్ట ర్‌గా పని చేస్తున్నాడు మురళి.

ఓ రోజు ఓ ఆగంతకుడు ఓ కవరు అతని చేతిలో పెట్టి మాయమయ్యాడు – ముత్యాల దస్తూరి విప్పి చదివాడు.

'మురళీ! కంగ్రాట్సు – నీ లక్ష్యం సాధించావు. కలెక్టరు కాగలిగావు – అఫ్‌కోర్సు! ప్రమోషను మీద కొన్ని సంత్సరాలలో జిల్లా కలెక్టరు అవుతావు – అప్పుడు డబుల్ కంగ్రాట్స్!

ఇంక పెళ్ళి చేసుకో! జీవితంలో మనం అనుకున్న వన్నీ జరగవు! జరిగేవన్నీ మన మంచికని సర్దుకుపో వడం నేర్చుకోవాలి! నన్ను చూడు – నేను ఎంతగా సర్దుకుపోతున్నానో! మా ఆయన కోటీశ్వరుడే – కాని సెక్సుమ్యానియా – కనిపించిన ప్రతి ఆడపిల్లని కోరు కునే రకం! క్యారెక్టర్ లెస్సు! డబ్బుకోసం ఎంతకైనా దిగజారగలడు. అందుకనీ నేను అతని ప్రతి రూపాన్ని ఈ లోకం లోకి తీసుకురావడానికి యిష్టప డలేదు. అతనికి తెలియకుండా చాలాసార్లు అబార్షన్ చేసుకున్నాను –


కాని ఇప్పుడు నేను తల్లిని! ఒక గొప్ప వ్యక్తిత్వం వున్న, ఒక గొప్ప శీలం కలిగిన పుణ్య పురుషుడికి వారసుడిని కనబోతున్నాను. ఇది చిదంబర రహస్యం! ఎవరికీ తెలియదు – నీకు తప్ప! ఈ వ్యవ హారం మనతో అంతం కావాలి సుమా!

నన్ను క్షమించు! ఆరోజు నువ్వు తొందర పడటా నికి కారణం నీ వ్యక్తిత్వం కాదు – కూల్ డ్రింక్‌లో నేను కలిపిన వయాగ్రాలాంటి మందు! కుంతిలా దేవుళ్ళను ప్రత్యక్షం చేసుకోలేక పోయినా – దేవుడి లాంటి నిన్ను వశం చేసుకోగలిగాను – ధన్యురాల్ని – ఇంకెప్పుడు కలవద్దు. ఇది కాల్చి పారేస్తావని నమ్ముతూ.

నీ స్నేహితురాలు

మాధవి!!

*




చిరునామా:

కె.వి.ప్రసాద్, ప్రిన్సిపాల్

ఏజెంట్స్ ట్రైనింగ్ సెంటర్, ఎల్.ఐ.సి.

న్యూ బస్‌స్టాండ్ ప్రక్కన,

అధోని, కర్నూల్ జిల్లా.

ఫోన్: 9963926610, 94401 66893